# నీతి కొరకు ఆకలిదప్పులు

## Hunger and Thirst for Righteousnss Sake

*"నీతి కొరకు ఆకలిదప్పులు గలవారు ధన్యులు; వారు తృప్తిపరచబడుదురు." మత్తయి 5:6*

## ఉపోద్ఘాతం

"తృప్తి పొందుట" అనే పదం చాలా అందమైన పదం. దాదాపుగా ప్రతి ఒక్కరు జీవితంలో ఎదుర్కొనే లక్ష్యం సంతృప్తి. ఇది మన హృదయాల నుండి మరియు మనస్సుల నుండి ఒక అవసరత నిమిత్తం సంతృప్తిని పొందే లక్ష్యమై వుంది. అతడు లేక ఆమె గెలవడానికి ఎంతో ప్రయత్నం చేసెనని తాము తెలుసుకోవటాన్ని బట్టి ఓడిపోయిన వారు సహితం సంతృప్తిని ఆనందించగలరు. క్రీడాకారుడు సంతోషంగా ఉండటానికి గెలవాల్సిన అవసరత లేదు. వారికైనా, అలాగే మనకైనా సంతోషంగా ఉండాలంటే సంతృప్తి అవసరం. ఒకవేళ గెలిచేవారు సరియైన ప్రయత్నం చేయకపోతే గెలిచినప్పటికిని వారు ఎల్లప్పుడూ సంతృప్తిని ఆనందించరు. మనం చక్కగా చేయటాన్ని గూర్చి లేదా మనం సరియైన ప్రయత్నం చేయటాన్ని గూర్చి యేసు ఒక ఉద్రేక వైఖరిని తెలియజేసాడు. మొదట మనం దేవుని నీతిని వెదకాలి అప్పుడు మనం ఆయన నీతిని మన సాధకముగా చేసుకుంటాము (1 యోహాను 2:29, 3:7).

> *"కాబట్టి యీ నా మాటలు విని వాటి చొప్పున చేయు ప్రతివాడును బండమీద తన యిల్లు కట్టుకొనిన బుద్ధిమంతుని పోలియుండును." మత్తయి 7:24.*

"చేయుట" అనే పదాన్ని యేసు ఉపయోగించాడు. ఇది ఒక మంచి అలవాటుకు పర్యాయపదం. అలవాటు అనేది మన గుణంలో పనిచేసే ఒక కార్యం. ఇది పరిస్థితిని అనుసరించి వివిధ సందర్భాలలో మనం ప్రవర్తించే దానిని బట్టి వ్యత్యాసంగా ఉండవచ్చు. ఒక మంచి అలవాటులో మూడు భాగాలున్నాయి: మొదట, ఒక పరిస్థితిలో ఏమి జరుగబడుట అవసరమో దానిని గ్రహించటం. రెండవది, చేయటానికి మనకు తెలిసిన దానిని చేయటం ఎలా అనేది. మనం సామర్థ్యులమేనా? జరగాల్సిన దానిని మనం జరిగించటానికి నిపుణత కలిగి యుండాలి. మూడవది, కర్తవ్యాన్ని పూర్తి చేయటానికి సమయాన్ని, శక్తిని కేటాయించాలని ఇష్టం కలిగియుండటం. సాధకము అనేది నేర్చుకోవడమై వుంది లేదా ఈ అలవాటు యేసు ఉపయోగించిన మాటల సందర్భములో మూడవ మూలకమై వుంది.

ఆయన బిడ్డల వలె దేవునితో ఉండి జీవించటానికి ఇష్టపడే క్రైస్తవుల కోసం యేసు జీవ నియమాన్ని బోధించాడు. నేర్చుకోవటంలో మొదటి మూలకం ఏమిటంటే ఆయన చెప్పిన దానిని గ్రహించటం. ఇది తెలివితో కూడి నేర్చుకోవడం అని పిలువబడుతుంది. యేసు బోధించిన దానిని గూర్చి ఒక వ్యక్తి ఎలా భావిస్తున్నాడు అనేది "నేర్చుకొనుటలో" తర్వాత స్థానమై వుంది. మన స్వాభావిక అవసరతలన్నిటికి ఆయన బోధ సంతృప్తినివ్వగలదని మనం తలస్తున్నామా? జీవితాన్ని గూర్చి ఆయన సత్యమును బోధిస్తున్నాడా? ఆయన వాగ్దానం చేసిన దానిని నెరవేర్చటానికి ఆయనకు శక్తి ఉందా? ఇది నేర్చుకొనుటలో విశ్వాస స్థానమై వుంది. ఇది హృదయ పూర్వకంగా నేర్చుకోవడం. ఇది "ఉద్రేక స్థానము" (affective stage) అని పిలువబడుతుంది. యేసు బోధ కొరకైన మన వాంఛ లేదా కోరిక అనేది ఆయన బోధించిన దానిని చేయాలనే మన గుణం యొక్క శక్తిపై ఆధారపడి వుంది.

యేసు బోధలను మన అలవాటుగా మార్చుకున్నప్పుడు, నేర్చుకొనుటలో మూడవ దానిని మరియు చివరి స్థానాన్ని సంపూర్తి చేసిన వారమవుతాం. మన ఇష్టము మన విశ్వాసం చేత నియంత్రించబడుతుంది. మన విశ్వాసం యేసు బోధలయందు ఉంది. యేసుక్రీస్తు యొక్క శిష్యులుగా ఉండుటకు మనం మూడు స్థానాలను తప్పక నేర్చుకోవాలి. తీర్పు దినం అనేది నేర్చుకునే మూడవ స్థానంపై ఆధారపడి ఉంటుంది. తీర్పును గూర్చిన అన్ని లేఖనాలు క్రైస్తవుడు చూపించే - ప్రవర్తన - అలవాట్లను గూర్చినవై వున్నాయి (మత్తయి 25:31-46; యోహాను 5:28; రోమా 2:6; 2 కొరింథీ. 5:10; ప్రకటన 20:12). తీర్పు దినమున ప్రజలు కృప చేత రక్షించబడతారని ప్రజల్ని నమ్మించే అనేక అబద్ధ బోధకులు ఉన్నారు. లేఖనాల ప్రకారం తీర్పు దినమున కృప చేత రక్షించబడటమనేది అబద్ధం.

ఆత్మ (ఇంగ్లీష్ spirit, గ్రీకు pneuma), జీవము (ఇంగ్లీష్ soul, గ్రీకు psuche) మరియు శరీరము (ఇంగ్లీష్ body గ్రీకు soma) అను లేఖన పదజాల తర్జుమాలో కొంత గందరగోళం ఉండుటవలన, ఈ రచయితలు ఈ పదముల ఉపయోగమును ఎలా అర్థం చేసుకొన్నారో తెలుసుకొనుటకు క్రింది విషయాలు గమనించండి.

ఆది. 2:7. "దేవుడైన యెహోవా నేలమంటి (హెబ్రీ adamah)తో నరుని (హెబ్రీ aw dawm - adam - ఆదాము) నిర్మించి వాని నాసికారంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ (హెబ్రీ nephesh (soul) a living creature) ఆయెను." నేలమంటి (శరీరం) మరియు జీవవాయువు (ఆత్మ) రెండూ జీవాత్మ (living soul) ఆయెనని గమనించండి. శరీరము, ఆత్మ రెండు తత్వాలు కలసినప్పుడు, మరొకటి అనగా జీవము రూపింపబడినది. అది జీవాత్మ (living soul). మొదటి జీవాత్మ ఆదాము. ఆయన క్రీస్తు యొక్క గురుతు (రోమా 5:14).

యోహాను 10:10,11. "గొర్రెలకు జీవము (గ్రీకు zoe - నిత్యజీవములోవలె) కలుగుటకు వచ్చితిని," మరియు "మంచి కాపరి గొర్రెల కొరకు తన ప్రాణము (గ్రీకు psuche - living soul)

పెట్టును.'' W. E. Vine's Expositiry Dictionary of New Testament Wordsలో క్రింది విషయాన్ని గుర్తించాడు చూడండి. "సాధారణముగా మాట్లాడితే, psuche (soul -జీవాత్మ) అనునది వ్యక్తిగత జీవము, జీవించు ఆత్మ; అయితే zoe (జీవము) ఆ జీవాత్మ యొక్క జీవము. zoe ఒక సూత్రముగా జీవము, నిశ్చయమైన అర్థములో జీవము, దేవుడు కలిగియున్న జీవములాంటిది. అయితే సూకే psuche సాధారణముగా మత్తయి 2:20లో సహజమైన జీవము అనికూడ Vine చెప్పాడు. ఈ రెండు మాటలు సాధారణముగా ఆ అర్థన్ని కలిగిఉంటాయి గాని, ఎప్పుడూ అదే అర్థన్ని కలిగి ఉండవు.

1 కొరింథీ 15:49. "మరియు మనము మంటినుండి పుట్టినవాని పోలికను ధరించిన ప్రకారము పరలోక సంబంధి పోలికను ధరింతుము.'' కాబట్టి, ఆది. 2:7 మరియు 1:27లోని ఆదాము వివరణ, మానవజాతి యొక్క సమస్త ప్రజలను వివరిస్తుంది (అపొ. కార్య. 17:24-28). ప్రజలందరు శరీరములో ఆత్మను కలిగి ఉంటారు, కాబట్టి వారు జీవించు ఆత్మలు/జీవాత్మలు. దేవుని కొరకు జీవించు పిల్లల ఆత్మలన్నీ; అలాంటివారిదే పరలోక రాజ్యము (మత్తయి 18:3)అని ప్రభువు చెప్పినట్లు వీరి ఆత్మలు పరలోకమును స్వతంత్రించుకొంటాయి. క్రైస్తవుల ఆత్మలన్నీ "మరణములో నుండి జీవములోనికి దాటియున్నవి'' (యోహాను 5:24). మన ఆత్మలు దేవుని కొరకు జీవించుచున్నవి. మన శరీరములు మరణదండన కలిగియున్నవి (1 కొరింథీ 15:22). ఆత్మ (soul, psuche; మన శరీరములోని ఆత్మ (spirit) యొక్క బద్రత) యొక్క రక్షణ కొరకు వెదకుచున్నాము. మన విశ్వాసము యొక్క గురి అది (1 పేతురు 1:9). మన భౌతిక మరణ సమయములో మన ఆత్మ మన ప్రస్తుత శరీరాలను విడిచిపెడుతుంది (యాకోబు 2:26). అయితే, మనము, మన ఆత్మలు (spirits), (మన స్వభావములు లేక మనము), శరీరము లేకుండ ఉండ కోరుకొనము (2 కొరింథీ 5:1-10). పరిశుద్ధాత్మద్వారా దేవునితో సహవాసం కలిగిన క్రైస్తవులు, మన ఆత్మలు మన శరీరమును విడిచినప్పుడు, పునరుత్థానములో క్రొత్త శరీరాలను పొందుతాము (రోమా 8:10,11; 1 కొరింథీ 15:42-44; 1 యోహాను 3:1-3). ఇది మన ఆత్మల రక్షణ. దేవుని కుమారులైన మన ఆత్మలు, యేసు ఇప్పుడు అనుభవిస్తున్న శరీరం లాంటి శరీరాలను కలిగి పరలోకములో జీవిస్తాము. శరీరములోని మన ఆత్మ (spirit) జీవాత్మ (soul).

## పాఠం

"తృప్తి పొందుట'' మరియు "ఆకలిదప్పులు'' అనే పదాలను ఒకే వాక్యంలో యేసు ఉపయోగించడానికి కారణం -మన స్వాభావిక అవసరతలను గూర్చి ఆయన బహు జాగ్రత్త కలిగియున్నాడు. ఆయన ద్వారా సమస్తమును సృష్టించబడింది గనుక యేసుకు మానవాళి గూర్చి పూర్తిగా తెలుసు అనే విషయం మనల్ని ఆశ్చర్యపరచక పోవచ్చు (కొలొస్స. 1:16). స్వాభావిక అవసరత మన పుట్టుకతో పాటుగానే వచ్చిందని ఈ పాఠంలో నిర్వచింపబడింది. మరొక మాటలో చెప్పాలంటే, ఇది నేర్చుకున్న అవసరత కాదు. ఇది ప్రజల పరిస్థితిలో సంతృప్తిని కోరి వారిని ప్రేరేపించేదిగా ఉంది. మన కోరిక లేదా అవసరత ఎంత బలమైనదిగా ఉంటుందో అంతగా మన సంతోషం దాని సంతృప్తి మీద ఆధారపడి వుంటుంది.

మన స్వాభావిక కోరికలు ఎంతగా సంతృప్తి చెందుతాయో అనే దాని మీద మన సంతోషం ఆధారపడి వుంటుందని ఆధునిక మనస్తత్వశాస్త్రం చెప్తుంది. ఆకలి, దప్పిక అనేవి ప్రజలు "భౌతిక అవసరతల''లో కలిగియున్న విభాగంలో చాలా బలమైన స్వాభావిక అవసరతలైయున్నవి. "కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు మీకనుగ్రహింప బడును'' అని మత్తయి 6:33లో యేసు చెప్పటాన్ని బట్టి ఈ మానవ అవసరతను గూర్చి తన వ్యాఖ్యలను సంక్షిప్తపరిచాడు. మన సంతోషానికి సంబంధించి నీతికి యేసు ఎంత ప్రాధాన్యత ఇచ్చాడో మన భౌతిక అవసరతల కొరకైన ఆహారం మరియు నీరుకు సంబంధించి కూడా ఆయన అంతే ప్రాధాన్యత ఇచ్చాడు. కాబట్టి, యేసు మనకిచ్చిన ఈ ధన్యతను అర్థం చేసుకోవడానికి ముందు, మన వాక్య భాగమందు ఆయన తెలియజేసిన విషయాలను మనం అర్థం చేసుకోవాల్సిన అవసరత ఉంది.

1. నీతి అనే పదాన్ని ఉపయోగించటంలో యేసు భావమేమిటి? ఈ ప్రశ్నకు జవాబు కావాలంటే రోమాలో ఉన్న క్రైస్తవులకు పౌలు వ్రాసిన పత్రికను మనం అభ్యసించాల్సిన అవసరత ఉంది.
2. ఆహారం మరియు నీరు కొరకు ఉన్న ప్రజల అవసరత యొక్క పోలికను యేసు ఎందుకు ఉపయోగించాడు? మానవాళి యొక్క స్వాభావికమైన అవసరతలను గూర్చిన వాస్తవాలు ఏమిటి? జీవితానికి కావాల్సిన భౌతిక విషయాలు మరియు సూత్రాలు లభ్యమయ్యేలా దేవుడు చేస్తున్నాడు, అయితే ఆయన మనల్ని రూపొందించిన విధానంలో మనం సంతృప్తిని పొందాల్సిన అవసరత ఉంది. బైబిలు గ్రంథంలో ఉన్న వృత్తాంతం దీని గూర్చే ఉద్దేశించబడింది.
3. ప్రజల ఉద్రేక వైఖరుల యొక్క వృద్ధి పట్ల స్వాభావిక అక్కరలు లేదా అవసరతల యొక్క సంబంధం ఏమిటి? వైఖరి అనగా ఏమిటి మరియు అది వ్యక్తిత్వానికి సంబంధించిందిగా ఎలా ఉంది? ఒకటో భాగం, ఒకటో పాఠంలో 'ఎ' నుండి 'డి' వరకు ఉన్న విషయాలను దయచేసి చదవండి.

4. "ధన్యులు" అనే పదం ఏ భావంతో వాడబడింది? మన వాక్యభాగంలో ధన్యులు అనేది సంతోషానికి పర్యాయపదమేనా? ఒకవేళ అయితే, సంతోషకరమైన వ్యక్తికి సంబంధించి యేసు యొక్క దృక్పథం ఏమిటి? మత్తయి "మకరియోస్" అను గ్రీకు పదాన్ని వాడి యున్నాడు, ఆ పదమే మన వాక్య భాగంలో "ధన్యులు" అని వాడబడింది. సంతోషాన్ని ప్రకటించటం అని దీని అర్థం.
5. ఒక వ్యక్తి "నింపబడటం" అంటే ఏమిటి? లోకం వివిధ జవాబులనిస్తుంది (1 యోహాను 2:15-17). యేసు, దేవుని రాజ్యమందుండే బిడ్డ యొక్క గుర్తును తెలియజేసాడు. ఈ అంత్యదినాలలో దేవుని రాజ్యంపై ఆయనకు అధికారం ఇవ్వబడింది.
6. చివరిగా, పటిష్టమైన వ్యక్తిత్వాన్ని వృద్ధి చేసుకోవటానికి ఉద్దేశించబడిన ఈ పాఠ్యాంశంలో యేసు బోధించిన ఇతర వైఖరులకు ఈ వైఖరి ఎలా సరిపోతుంది?

మనం ఆకలిదప్పులు కలిగియుండాల్సిన నీతి ఏమిటి? "డైకాసునే" అనే గ్రీకు పదం నుండి నీతి అనే మాట వచ్చింది, అక్షరార్థంగా దీని అర్థమేమిటంటే సరిగా లేదా న్యాయంగా ఉండే గుణం లేదా లక్షణం. అంతకు పూర్వం ఇది సరైన జ్ఞానము (right-wise-ness) గా తర్జుమా చేయబడింది. ఇది స్పష్టంగా దాని అర్థాన్ని వ్యక్తపరుస్తుంది. ఇది దేవుని వైఖరిని తెలియజేయటానికి వాడబడింది. ఇది గుణానికి సంబంధించిన విభాగంలోనిది. మత్తయి 5:6,10,20; 6:33లో మత్తయి ఈ పదాన్ని ఉపయోగించాడు. బయలుపరచబడిన దేవుని చిత్తానికి ఏది సరియైనదిగా లేదా ఏది న్యాయమైనదిగా ఉందో అదే ఆయన మాట్లాడాడు.

రోమా సంఘానికి అపొస్తలుడైన పౌలు వ్రాసిన పత్రికలో నీతి యొక్క సరియైన దృక్పథాన్ని గూర్చి దేవుడు మనకు వివేకమిచ్చాడు. క్రింద ఉన్న జాబితాలో వాటికి సంబంధించిన కొన్ని విషయాలను చూడండి:

1. దేవుని నీతి ఉంది మరియు మానవుని నీతి ఉంది; అయినా, యేసు తన ప్రసంగంలో దేవుని నీతిని గూర్చి మాట్లాడాడు (రోమా 10:3).
2. మనం గ్రహించాల్సిన రెండు నీతి దృక్పథాలున్నాయి :
   ఎ. ఒకటి, నీతి అనేది దేవుని ప్రవర్తన. ఆయన ప్రవర్తన ఆయన స్వభావం చేత నియంత్రించబడుతుంది. దేవుడు పరిశుద్ధుడు; కాబట్టి, ఆయన చిత్తం నెరవేర్చబడుటకు ఆయన ఉపయోగించు మార్గమే నీతియై వుంది. దేవుడు పరిశుద్ధుడైయుండగా, ఆయన పాపులను తన సహవాసంలోనికి అంగీకరించడు; కాబట్టి, దేవుని న్యాయ విధి ఏమిటంటే, పాపులు మరణానికి పాత్రులు -దూరమగుట (రోమా 1:32). అదే సమయంలో దేవుడు పాపాలను క్షమించి పాపులైన అబ్రాహాము మరియు రాజైన దావీదు వంటి వారితో కూడా సహవసించాడు (రోమా 4:1-8). సిలువపై చనిపోవుటకు యేసును పంపించే నీతి కార్యంలో తన శాసనానికి (decree) తగినట్లు ఆయన విశ్వాస్యతను బట్టి దేవుని పరిశుద్ధత వెల్లడి చేయబడింది. యేసు దేవుని నీతిని తన జీవితంలో మరియు మరణంలో ప్రదర్శించాడు (మత్తయి 3:15; యోహాను 12:27,28). ఆయన దేవుని చిత్తాన్ని బోధించాడు మరియు దాని ప్రకారం జీవించాడు. దేవుని చిత్తం అనేది ఆయన ప్రవర్తనలో దేవుని నీతియై వుంది (యోహాను 5:19). ప్రజలు విశ్వాసాన్ని కలిగియుండే నిమిత్తం యేసు అందరి కోసం చనిపోయాడు. వారి పాపాల నిమిత్తమై ఆయన రక్తం దేవునికి దయానుగ్రహమైన బలిగా ఉంది (రోమా 3:25,26).
   బి. రెండు, క్రైస్తవులకు అనుగ్రహించబడిన "నీతి దానము" ఉంది (రోమా 5:17). ఈ బహుమానం ద్వారా క్రైస్తవుల జీవితాలలో కృప ఏలుచున్నది (రోమా 5:21). దేవుడు తన న్యాయ విధి పట్ల విశ్వాస్యత గలవాడైయున్నాడు గనుక నీతి దానము క్రైస్తవులకు ఇవ్వబడింది. "అది యేసుక్రీస్తు నందలి విశ్వాసమూలమైనదై, నమ్ము వారందరికి కలుగు దేవుని నీతియైయున్నది." రోమా 3:22. యేసు రక్తం యొక్క పాప పరిహారార్థ బలిలో మన విశ్వాసాన్ని ఆయన చూస్తుండగా క్రైస్తవులమైన మనం దేవుని చేత నీతిమంతులుగా ఎంచబడ్డాం (2 కొరింథీ. 5:21). క్రైస్తవ జీవితాలు నీతిమంతులుగా తీర్చబడిన జీవితాలు (రోమా 5:9-11,17,18). ప్రతి విషయంలో యేసుక్రీస్తు నందలి మన విశ్వాసాన్ని బట్టి దేవుడు ఏం చెప్తున్నాడో మనం ఆ విధంగానే ఉన్నాం. మనం దేవుని పిల్లలం (రోమా 8:16). విశ్వాసమూలమున నీతిమంతులుగా తీర్చబడుట అనే సిద్ధాంతాన్ని గూర్చి పైన చెప్పబడింది (రోమా 4:25). ఆదాము హవ్వలు నిబంధనను అతిక్రమించియుండగా దేవుడు ఈ సిద్ధాంతాన్ని ఆధారం చేసికుని మానవాళితో నిబంధనలు చేసియున్నాడు.
3. యేసు రక్తం బలి నాణ్యతలో ఉన్న అభివృద్ధి కారణంగా దేవుని సహవాసం మరియు దేవుని నిబంధన బహుగా హెచ్చించబడ్డాయి (హెబ్రీ. 10:1-3). పరిశుద్ధాత్ముడు ఇప్పుడు క్రైస్తవులతో నివసించుచున్నాడు (గలతీ. 3:11-14; ఎఫెసీ. 2:22; తీతు 3:4-7). క్రైస్తవులు దేవునితో సమాధానాన్ని కలిగియున్నారు (రోమా 5:1; హెబ్రీ. 8:12). "అపరాధ భావం లేదు, భయం లేదు మరియు దేవుడు ఉన్నాడు." ఆదాము హవ్వలు పాపం చేయటానికి ముందు వారు ఆనందించిన వాతావరణం ఇదే. అయితే దేవుడు మరలా ఈ ఆత్మీయ వాతావరణాన్ని "క్రీస్తునందు" తిరిగి తీసుకు వచ్చాడు.

4. "విశ్వాస మూలమైన దేవుని నీతి" క్రైస్తవుల హృదయాలలో నుండి మాట్లాడుతుంది. అది **యేసే ప్రభువని** "ఎవరైతే" ఒప్పుకుంటారో వారికి కలుగుతుంది (రోమా 10:5-10). నీటిలో బాప్తిస్మానికి ముందు ఏవో కొన్ని మాటలు చెప్పటంకాదు, ఇది దాని కంటే ఎక్కువ సాక్ష్యమిచ్చేటట్లు చేస్తుంది, ఇది ఒక వైఖరి, ఆచారం కాదు.
5. క్రైస్తవులు తమ శరీరాలను "నీతి సాధనములు"గా సమర్పించుకుంటారు (రోమా 6:13).
6. నీతికి నడిపించే విశ్వాసానికి క్రైస్తవులు విధేయులైయున్నారు (రోమా 1:5; 6:16).
7. క్రైస్తవులు దేవునికి మరియు ఆయన నీతికి దాసులైయున్నారు (రోమా 6:18-23).
8. విశ్వాసం కలిగిన ప్రజలకు యేసుక్రీస్తు సువార్తయందు దేవుని నీతి బయలు పరచబడింది. అది రక్షించటానికి దేవుని శక్తియైయున్నది (రోమా 1:16,17).

పైన చెప్పబడినదంతయు నీతి కొరకు ఆకలిదప్పులు గల వ్యక్తి యొక్క వైఖరి. ఇవి ఆచారాల జాబితా గాని సామెతల జాబితా గాని కాదు. వాటిని చేయమని దేవుడు మనకు ఆజ్ఞాపించాడు గనుక క్రైస్తవులమైన మనం కేవలం చేసేవి కాదు. కాని ఇది క్రియల వలనైన నీతియై వుంది (రోమా 3:27-31). అంటే ఇది నీతిని ఆశించే బలమైన వైఖరి కలిగియున్న వ్యక్తి యొక్క ప్రవర్తనయై వుంది. నిరీక్షిస్తున్న విషయాల కొరకైన -విశ్వాసమందు ఈ వైఖరికి ఆధారం కలిగి ఉంది (హెబ్రీ. 11:1). విశ్వాసం కలిగిన ప్రజలు ఉన్నారు వారు "నింపబడిన" జీవితాన్ని కలిగియుంటారు. లోకంలో ఇది ఎక్కువగా యౌవన ప్రజలలో స్పష్టంగా కనబడుతుంది. దీనిలో గాని దానిలో గాని విశ్వాసంతో వారు సాధకము చేస్తారు, చివరిగా కొంతమంది దేవుని నీతిని గూర్చి తెలుసుకుంటారు. తిరిగి జన్మించిన తర్వాత వారిని దేవుడు నీతిమంతులుగా లెక్కిస్తాడని వారు తెలుసుకుంటారు. యేసుక్రీస్తు సువార్తలో బయలుపరచబడిన దేవుని సత్యమందు మరియు దేవుని ప్రేమయందు వారు విశ్వాసాన్ని కలిగియున్నారు. క్రైస్తవ జీవిత అనుభవ లాభాలను కలిగియుండే నిమిత్తం, తమ జీవితాలకు దేవుని నీతి సూత్రాలను అన్వయించుకోవడం ద్వారా కలిగే ఫలితాలను వారు వెదకుతారు. వారు తమ సామర్థ్యత నెరవేర్పును వెదకుతారు.

వారు నింపబడాలని ఆశిస్తున్నారు. దీని అర్థమేమిటంటే శరీరంలోను ఆత్మలోను మంచి బలవంతులై వుండాలని వారు కోరుతున్నారు. లోపలికి తీసుకునే సరైన ఆహారం శరీరానికి బలాన్ని చేకూరుస్తుంది. సత్యాన్ని నేర్చుకోవటమనేది ఆత్మకు బలాన్ని చేకూరుస్తుంది. వారు సంతోషంగా ఉండాలని ఆశిస్తున్నారు. సంతోషం అనేది నింపబడటం ద్వారా కలిగే ఫలితం. సాధకము చేయబడు విశ్వాసం ఆధారంగా ఉన్న ధన్యతల యొక్క అభివృద్ధి కంటే ముందు సంతోషం కలగదు.

## సారాంశం

గనుక, యేసు మాట్లాడింది దేవుని నీతే గాని మన స్వనీతి కాదు. దేవుని నీతి అంటే ఏమిటి? దేవుడు ఏమైయున్నాడో అదే నీతియై వుంది మరియు ఆయన చేసే సమస్తం నీతియై వుంది. దేవుని ఉగ్రత దేవుని నీతియై వుంది (రోమా 9:22). ఆయన కుమారుడైన యేసుక్రీస్తు నందు దేవుని నీతి బయలుపరచబడింది. "విశ్వసించు ప్రతివానికి నీతి కలుగుటకై క్రీస్తు ధర్మశాస్త్రమునకు సమాప్తియైయున్నాడు" రోమా 10:4. ఈ రోజు యేసుక్రీస్తు యొక్క బోధలలో మరియు క్రియలలో లోకానికి దేవుని నీతి బయలుపరచబడియున్నది. కాబట్టి, ఒక వ్యక్తి ఇంకా పాపంలో పడియుండగా నీతి కొరకు ఆకలిదప్పులు గల వైఖరి అనేది తప్పక వృద్ధి చెందే ఉద్రేకమైయుండాలి. అతడు లేక ఆమె సువార్త విన్నప్పుడు ఈ వైఖరి బలపరచబడుతుంది. ముత్యాలు అమ్మే వర్తకుడు పరలోక రాజ్యాన్ని కనుగొన్నప్పుడు అతడు కలిగియున్న వైఖరి ఇదే (మత్తయి 13:45,46).

దేవుడు తన స్వంత నీతి పట్ల విశ్వాస్యతను ఎలా కలిగియున్నాడో ప్రజలు గ్రహించినప్పుడు నిజమైన నీతిని కనుగొన్నామనే విశ్వాసాన్ని వారు కలిగియుంటారు. వారి స్వంత ప్రవర్తనను వృద్ధి చేసుకునే సమయంలో దేవుని నీతి దానమును వారు కలిగియుండగలరని చెప్పబడినప్పుడు, వారి జీవాత్మకు చెప్పనశక్యమైన సంతృప్తి కలుగుతుంది.

ఒక వ్యక్తి యొక్క స్వాభావిక అవసరతలకు మరియు దేవుని నీతిని తమ ప్రవర్తనగా ఉపయోగించటానికి వారు వెదికే స్థితికి మధ్య గల సంబంధం ఏమిటి? మంచి మానసిక ఆరోగ్యంతో ఉన్న ప్రజలు "జీవించు ఆత్మ"ను ప్రేమిస్తారని గమనించండి. నీతికై ఆకలిదప్పుల కొరకు ప్రోత్సాహం అనేది మన కొరకు ఉన్న దేవుని నీతి మరియు దేవుని ప్రేమయందు సాధకము చేయబడు విశ్వాసంపై ఆధారపడి వుంది (ఎఫెసీ. 5:33). తమను తాము ప్రేమించుకునే ప్రజలు తమను తాము పరీక్షించుకుంటారు. "పగిలిన" దానిని వారు అతికించటానికి ఇష్టపడతారు. ఇది సహజమైన వైఖరి. ప్రజలు ప్రేమించే వస్తువులు గాని ఇష్టపడే వస్తువులు గాని పగిలిపోయినప్పుడు వాటిని తిరిగి అతికించాలని కోరుకుంటారు - అది వాహనమైనా కావచ్చు లేదా వంట సామాగ్రియైనా కావచ్చు. "మన నీతి క్రియలన్నియు మురికి గుడ్డలవలె ఉన్నాయి" అని ప్రజలకు చెప్పమని యెషయాతో దేవుడు చెప్పాడు (యెషయా 64:6). మన నీతి సంపూర్తిగా పరిశోధింపబడాలని దేవుడు తలస్తున్నాడు.

"ఆత్మ విషయమై దీనత్వపు" వైఖరి గల ప్రజలు దేవుని మాట వింటారు. నీతి కొరకైన ఆకలిదప్పులనే ఈ వైఖరిని వారు కలిగియుంటే ఆయన సలహాకు విశ్వాసంతో వారు

ప్రతిస్పందిస్తారు. స్వాభావిక అక్కరల కొరకైన సంతృప్తిని పొందటానికి తమ దుర్నీతి ప్రవర్తనను వారు సరిచేసుకుంటారు. ఆయన మనల్ని తన స్వరూపంలో సృజించాడు గనుక దేవుని నీతి ఎల్లప్పుడూ మానవాళి కొరకు పనిచేస్తుంది (యాకోబు 3:9).

తల్లిదండ్రులు తమ బిడ్డల్ని ప్రేమిస్తున్నట్లుగా మనల్ని మనం ప్రేమించు కుంటున్నాం. నీతి కొరకు ఆకలిదప్పులనే ఉద్రేకం తల్లిదండ్రుల ప్రేమ వంటి దేవుని ప్రేమయందు మన విశ్వాసానికి చూపే విధేయతలో వృద్ధి అవుతుంది (గ్రీకు agape, అగాపే). తల్లిదండ్రులు వారి బిడ్డలను పెంచే నిమిత్తం సరైన ప్రవర్తనను ఉపయోగించటానికి తల్లిదండ్రులు ఆకలిదప్పులు కలిగియున్నారు, ఎందుకంటే తమ బిడ్డలు సంతోషంగా జీవించాలని వారు కోరుకుంటున్నారు. దేవుడు మానవులందరి ప్రాణాలను ప్రేమిస్తున్నాడు ఎందుకంటే ఈ ప్రాణాల యొక్క ఆత్మ దేవుని యొద్ద నుండి వచ్చింది. అవి పగిలిపోయినప్పుడు, నింపబడకుండా ఉన్నప్పుడు ఆయన బాధపడతాడు ఎందుకంటే ఆయన ప్రేమమైయున్నాడు (1 తిమోతి 2:3-6; 1 యోహాను 4:16-18; ఎఫెసీ. 4:30). ప్రజలు సత్యాన్ని విని విశ్వాసమును కలిగియున్నప్పుడు, వారి జీవితాలలో పగిలిన దానిని అతికించటానికి పరిష్కారాన్ని కనుగొన్నట్లు వారు తెలుసుకుంటారు. తమలో తాము కొన్నిటిని కలిగియుండాలనే ఆకలి తమ కోసం తాము కలిగియున్న ప్రేమ చేత పురికొల్పబడింది.

అలాగే వారు **దుఃఖించు** వైఖరిని కూడా కలిగియుంటే, ఇతర ప్రజల కోసం సరైన దానిని కోరుకుంటారు. వారి నెరవేర్పు అనేది దేవుని నీతిని సాధకము చేయటం ద్వారా వచ్చే ఫలితమై వుంది. ప్రపంచంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఒప్పుకునేది ఒకటి ఉంది, "మేము సంతోషంగా ఉండాలని కోరుతున్నాము" అనేది ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు. అది ఎలాగో యేసు మనకు చెప్తున్నాడు. ఆయన తన ప్రసంగంలో మన స్వాభావిక అవసరతలను ఆరోగ్యకరమైన వ్యక్తిత్వం యొక్క అభివృద్ధికి జత చేసాడు. కార్యక్రమం యొక్క విజయవంతమైన ఫలితం ఏమిటంటే నింపబడుతూ, నెరవేర్చబడుతూ ఉండటమే.

## చర్చ కోసం ప్రశ్నలు

1. ఈ పాఠంలో ఆకలిదప్పులనే పోలికను వాడటంలో యేసు యొక్క జ్ఞానము ఏమిటి?
2. "సంతృప్తి" అనే పదం ఆహ్లాదమైన స్వరాన్ని ఎందుకని కలిగియుంది?
3. మన స్వాభావిక అవసరతల కొరకైన సంతృప్తిని గూర్చిన సమాచారానికి యేసు సరియైన మూలంగా ఎందుకు ఉన్నాడు?
4. మన వాక్య భాగాలలో యేసు పరిచయం చేసిన అంశాలను కలిగియుండే కొన్ని వాక్యాలను సంక్షిప్తంగా వ్రాయండి.
5. క్రొత్త నిబంధనలో "నీతి"ని గూర్చి మనకు చక్కగా చెప్పే ఒక పత్రిక పేరు ఏమిటి?
6. ఈ పత్రికలో చెప్పబడిన రెండు నీతి దృక్పథాలలో ఉన్న వ్యత్యాసం ఏమిటి?
7. ఒకని దుర్నీతి ప్రవర్తనను సరిచేసుకోవడానికి దేవుని నీతిని ఉపయోగించటం కోసం ఉన్న ప్రోత్సాహం ఏమిటి?
8. ఈ పాఠ్య క్రమంలో మనం అభ్యసించిన ఇతర వైఖరులకు ఈ వైఖరి ఎలా సంబంధించినదై వుంది?
9. దేవుని నీతికి దాసునిగా మారటం అనేది నీతి కొరకు ఆకలి దప్పులు కలిగి యుండటం అనే దానికి ఎలా సంబంధించినదై వుంది?
10. "నింపబడుతూ ఉండటం" అనే బహుమానాన్ని ఒక క్రైస్తవుడు ఎలా పొందుతాడు?